
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
సోమవారం 1 సెప్టెంబర్ 2025 - పేజీలు 8





## అందాల ఆరబోత...


# ఆపై బుకింగ్..!!






- ఉమ్మడి గుంటూరు జిల్లాలో హైటెక్ వ్యభిచార దందా
- అద్దె గదుల్లో అసాంఘిక కార్యకలాపాలు
- పూర్తి స్థాయిలో నిఘా పెట్టని పోలీసులు
- అప్పుడప్పుడే తనిఖీలు.. ఆ తర్వాత షరా'మామూలే'
- అంతా 'వాట్సాప్' నుంచే..!

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతిలో ప్రపంచాన్ని ఆవిష్కృతం చేసింది. ఖండాంతరాల ఆవతల జరిగిన ఉదంతాలనూ క్షణాల్లో వీక్షించగలిగే నైపుణ్యం ఇప్పుడు అందరికీ అందివచ్చింది. రెండు మిగతా 3వ పేజీలో










కొన్ని పెద్ద హోటళ్లు గలీజు పనులకు అడ్డాగా మారాయి.. పేరొందిన లాడ్జీలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్ర బిందువయ్యాయి.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వాట్సాప్ వేదికగా హైటెక్ వ్యభిచార దందాకు తెరలేపారు.. పదుల సంఖ్యలో వాట్సాప్ గ్రూపులు సృష్టించి.. అందమైన అమ్మాయిల ఫొటోలను షేర్ చేస్తూ విటులను ఆకర్షిస్తున్నారు.. గుట్టుచప్పుడు కాకుండా ఇదంతా నడిపిస్తున్నారు..

నేటి దినపత్రిక సూర్య,
పల్నాడు /గుంటూరు ప్రతినిధి

## వంగిపురంలో ఎరువుల షాపులను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం వంగిపురం గ్రామంలో ఉన్న పలు ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, స్థానిక వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా లైసెన్సులను, రికార్డులను, స్టాక్ రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈపాస్ మిషన్లో నిల్వలతో భౌతిక నిల్వలను తనిఖీ చేసి చూశారు. అక్కడ కొన్ని వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. స్టాక్‌ని స్టాప్ సేల్ చేయాలని స్థానిక మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. గ్రామంలో ఉన్న సుబ్బలక్ష్మి పెస్టిసైడ్స్ షాపులో 200 బస్తాల డిఏపి, 180 బస్తాల 20:20 ఎరువులను గుర్తించారు. ఈ ఎరువుల విలువ రూ.4,80,000/-ఉంటుందని నిర్ధారించారు. శ్రీనివాస ఏజెన్సీస్ షాపు నందు డిఏపి 700 బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఎరువుల విలువరూ. 9,24,000/- ఉంటుంది. ఈ తనిఖీలలో జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులైన ఇన్స్పెక్టర్ కే. చంద్రశేఖర్ వ్యవసాయ అధికారి సి.హెచ్. ఆదినారాయణ ,మండల వ్యవసాయ అధికారిని షేక్ సుగుణ బేగం,, సిబ్బంది పాల్గొన్నారు.







## బతుకు బండికి వెన్నుదన్ను

- పేదలకు చేతనైనంతలో సాయమందిద్దాం
- తోపుడు బండ్లు, విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు అందే చిరుసాయం వారి జీవితాలకు ఆధారంగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరు నగరంలో డీఎస్ నగర్‌లో ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా వీధి వ్యాపారులకు మిగతా 3వ పేజీలో

# సత్తెనపల్లి పేకాట స్థావరంపై దాడి

**– 15మంది వ్యక్తులు అరెస్టు**
**– రూ. 2,45,670 నగదు స్వాధీనం**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం అర్ధరాత్రి సమయంలో సత్తెనపల్లి పట్టణంలోని ఓ ప్రముఖ లాడ్జి నందు పేకాట ఆడుతున్నారని తమకు వచ్చిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిని తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి 15 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సత్తెనపల్లి టౌన్ సిఐ ఎన్.నాగమల్లేశ్వర రావు తెలిపారు. వారి వద్ద నుండి రూ 2,45,670 నగదు, 21 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు.సత్తెనపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి టౌన్ సిఐ ఎన్.నాగమల్లేశ్వర రావు హెచ్చరించారు. ఈ దాడిలో పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాలలో త్రాగునీరు ఏర్పాటుకు రోటరీ క్లబ్ సహకారం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు త్రాగునీరు ఏర్పాటుకు రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం తెనాలి సభ్యులు ఆదివారం శంకుస్థాపన చేశారు. క్లబ్ సభ్యులు సహకారంతో మంచినీరు త్రాగుటకు క్యాపులు ఏర్పాటు చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శోభా దేవి తెలిపారు. క్లబ్ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ ,అసిస్టెంట్ గవర్నర్ పూర్ణ చందు, ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలికోన్నత పాఠశాలలో త్రాగునీరు కొరతను రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం సభ్యులు ముందుకొచ్చి తీర్చునున్నందుకు పాఠశాల విద్యార్థు నులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్. శోభా దేవి, దోస్త్ అధ్యక్షులు ఎం.గాంధీ,ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేశ్వరరావు ఎం. ఆంతోనమ్మ, దేశం పార్టీ నాయకులు గూడూరు వెంకటరావు, వల్లూరు నరసింహారావు, గద్దె వాసు, నక్కచిరంజీవి, కన్నెగంటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని నిమజ్జనాల్లో నిబంధనలు పాటించండి : ఎస్సై తిరుపతిరావు

**మాచవరం , మేజర్ న్యూస్ :**

మాచవరం మండలంలో వినాయక చవితి వేడుకలు భాగంగా నిర్వహిస్తున్న నిమజ్జనా కార్యక్రమాలు నిబంధనలు పాటించాలని ఎస్సై తిరుపతరావు సూచించారు మాచవరం మండలం గోవిందాపురం కృష్ణా నదిలో గత రెండు రోజులుగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఆదివారం ఐదో రోజు కావడంతో ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి వచ్చాయి. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు ప్రతిరోజు కృష్ణా నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్నామని నిమజ్జరాత్ కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా గజ ఈతగాళ్లు లైవ్ జాకెట్లు వారి పోలీస్ బందోబస్తు భారీ గేట్లు ఏర్పాటు చేశామన్నారు అలాగే విగ్రహాల నిమజ్జనం చేసే సమయంలో 5 లేదా 6 మందిని మాత్రమే నీటిలోనికి దిగాలని సూచించారు చిన్న పిల్లలు ముసలి వారిని నిమజ్జనానికి దూరంగా ఉంచాలని సూచించారు నిబంధన అతిక్రమిస్తే ఖండించర్లు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే ఊరేగింపుల్లో డీజే లువాడకూడదని హెచ్చరించారు



# జవాబు దారీతనం, పారదర్శకతను కోల్పోతున్న ఎన్నికల కమిషన్

**– డా. సి హెచ్ దివాకర్ బాబు, న్యాయ కోవిదులు**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం గత దశాబ్ద కాలంగా స్వయం ప్రతిపత్తిని కోల్పోతూ పారదర్శకంగా జవాబు దారీతనంతో వ్యవహరించడం లేదని ప్రముఖ న్యాయ కోవిదులు, సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. దివాకర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగం – భారత ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తి అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురు దత్ అధ్యక్షత వహించారు. డా.సి. హెచ్. దివాకర్ బాబు ప్రసంగిస్తూ రాజ్యాంగం పై నమ్మకం, విశ్వాసం లేని వాళ్ళు నేడు పాలకులుగా కొనసాగుతూ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నా రన్నారు. భారత ఎన్నికల కమిషన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తినీ తొలగించి, ఆ స్థానంలో మరో కేంద్రమంత్రిని పెట్టడం ద్వారా ఎన్ని కల కమిషన్ స్వతంత్రం ను కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. బీహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా 65 లక్షల ఓట్లను తొలగించడం, ఆధార్ కార్డును పరిగణన లోకి తీసుకోకుండా జనన ధ్రువీకరణ లాంటి పత్రాలను కోరడం హాస్యాస్పదమన్నారు. అత్యధికులు బీహార్ నుండి వలస కార్మికులుగా పలు రాష్ట్రాలకు వలసలు పోతున్న స్థితిని ఎన్నికల కమిషన్ పరిగణలోకి తీసుకోక పోవడం విచారకరమన్నారు. 2014లో దాదాపు 72 శాతం మంది దేశవ్యాప్తంగా ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయని భావిస్తే నేడు 64 శాతం కు తగ్గిందన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు 50 సంవత్సరాలు పైబడిన వారిలో 90 శాతం మందికి లేవని, మరోవైపు 99 శాతం జనాభాకు ఆధార్ కార్డు అందుబాటులో ఉందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 100 కోట్లకు పైగా ఓటర్లు ఉన్న భారత దేశంలో ఎన్నికల కమిషన్ కు దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సొంత సిబ్బంది ఉండాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛంగా ఉంటే ప్రజాస్వామ్యం వికసిస్తుందని, ఓటర్ల జాబితా రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ ఎన్నికల కమిషన్ తీసుకోవాలన్నారు. 130వ రాజ్యాంగ సవరణ అమలులోకి రాకుండా ప్రతి ప్రజాస్వామ్యవాది ఉద్యమించాలన్నారు. గత పది సంవత్సరాలుగా 14 మంది ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రు లను అరెస్టు చేశారని, భాజాపాకు చెందిన ఏ ఒక్క మంత్రిని అరెస్టు చేయలేదన్నారు. వేలాది కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టి నేర చరిత్ర గల దాదాపు 25 మందిని బిజెపి పార్టీలోకి చేర్చుకొని వారిని పునీతులను చేసిన ఘనత భాజాపాకే దక్కుతుందన్నారు. ఆధార్ కార్డును ఓటరు కార్డుకు సంధానం చేస్తే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ ప్రసంగిస్తూ రాజ్యాంగ మౌళిక స్వరూపానికి భంగం కలగకుండా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి ప్రసంగిస్తూ కాగ్, యూపీఎస్‌ఎస్సి ,ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగ బద్ధ సంస్థలలో అధికార పార్టీల జోక్యం ఉండరాదన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక సంయుక్త కార్యదర్శి డాఎం టి. సేవా కుమార్, ప్రోగ్రెసివ్ ఫోరమ్ అధ్యక్షులు పి. మల్లికార్జునరావు, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సిపిఎం నేత నళినీ కాంత్, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు.


# ఐరా హార్ట్ అండ్ పాలీ క్లినిక్‌లో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం



**గుంటూరు నగర ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తల్లి ఆరోగ్యం, శిశువు భవిష్యత్తు కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ దిశగా గుంటూరు నగరంలోని ఆనందపేట 10వ వీధి, పంచవటి అపార్ట్‌మెంట్ల సమీపంలో ఉన్న ఐరా హార్ట్ అండ్ పోలీ క్లినిక్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరం సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగనుంది. గర్భిణీ స్త్రీలకు ఒకే వేదికపై వివిధ నిపుణుల వైద్య సేవలు అందించడానికి ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఇందులో ప్రసూతి నిపుణులు డాక్టర్ షేక్ సాజిదా, హృదయ నిపుణులు డాక్టర్ అఖీఫ్ అహ్మద్ బేగ్, సాధారణ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎం.ఎ. సమీనా ఫరహీన్ కలిసి సేవలందిస్తున్నారు. గర్భధారణ సమయంలో తల్లి శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయని, ముఖ్యంగా గుండెకు సంబంధిత సమస్యలు నిర్లక్ష్యం చేస్తే మాతృశిశు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వైద్యులు హెచ్చరించారు. ఈ తరహా సమస్యలను గుర్తించేందుకు రక్తపోటు, చక్కెర, గుండె పరీక్షలు చేయించడం చాలా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య సంప్రదింపులు, ఉచిత రక్తపోటు మరియు చక్కెర పరీక్షలు, ఉచిత గుండె పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ అఖీఫ్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ, "గర్భధారణ కాలంలో గుండె సమస్యలు సాధారణంగా నిర్లక్ష్యం చేయబడతాయి. కానీ ఇవి తల్లి ప్రాణానికే కాకుండా శిశువు ప్రాణానికి కూడా ముప్పు కలిగించవచ్చు. గుండె సంబంధిత పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవడం ప్రతి గర్భిణీ స్త్రీకి అత్యంత అవసరం. సమగ్ర వైద్య పరీక్షలతో గర్భిణీ స్త్రీలకు ధైర్యం, భద్రత కలుగుతుంది. ఈ శిబిరం ద్వారా అందరికీ ఆ అవగాహన కలగాలి" అని వివరించారు. అలాగే డాక్టర్ షేక్ సాజిదా మాట్లాడుతూ, "మాతృస్వస్థతే శిశు ఆరోగ్యానికి పునాది. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల అనుకోని సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవచ్చు" అని తెలిపారు.

# మొబైల్ షాపుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

**– కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సెల్ఫోన్ షాపుల వ్యక్తులకు లోన్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు నా వంతుగా కృషి చేస్తానని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మొబైల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు సెల్ బాబు, కార్యదర్శి క్లాసిక్ జిలానీలు కేంద్ర మంత్రిని కలిశారు. గుంటూరు మొబైల్ షాప్ ల సమస్యలను పరిష్కరించాలని, మొబైల్ షాప్ లో టెక్నిషన్లకు సబ్సిడీ లోన్లు, ఇళ్ల స్థలాలు, వారి సమస్యలు పరిష్కరించే విధంగా విషయాలని మొబైల్ షాప్స్ అసోసియేషన్ వారు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ మీ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను గుంటూరు ఈస్ట్,వెస్ట్, ప్రత్తిపాడు, తాటికొండ, చేబ్రోలు, బుడంపాడు, కాకాని, పేరేచర్ల అనుసంధానమై ఉన్న మొబైల్ షాప్స్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు సెల్ బాబు, కార్యదర్శి జుబేర్, క్లాసిక్ జిలానీలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాని, కొనకళ్ళ సత్యనారాయణ, నూర్, మార్కండేయులు,రహీం,ఇంతియాజ్, రషీద్, మల్లికార్జున్ రావు, మస్తాన్వలి, సలాం, ఆజం, శేషు ఇమ్రాన్, మస్తాన్వలి, సమీర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి అన్నదాన కార్యక్రమం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక సంక్షేమ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణపతి వినాయక చవితి సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిప్రపత్తులు, సంస్కృతి సంప్రదాయాలకు మాత్రమే కాక సామాజిక చైతన్యానికి ప్రతీక వినాయక చవితి వేడుక" అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అందుకే కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఈ పర్వ దినాన్ని సంతోషంగా జరుపుకుంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ ఎస్ పవన్ కుమార్, సెక్రెటరీ షేక్ దాదా, షేక్ రహమతుల్లా, వైస్ ప్రెసిడెంట్ బుజ్జి బాబు, కమిటీ సభ్యులు శ్రీను, పోలిరెడ్డి మాల్యాద్రి పుల్లారావు శ్రీకాంత్, దుబాయ్ శ్రీను, సంధాని, మరియబాబు తదితరులు పాల్గొన్నారు.



# హీరో నారా రోహిత్‌తో కలిసి వినాయక పూజల్లో పాల్గొన్న మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని విద్యానగర్లో ఎంఎంకె యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షష్టమ(6వ) గణపతి మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన గణేశుని మండపంలో ప్రముఖ సినీ హీరో నారా రోహిత్, సుందరాకాండ టీం సభ్యులతో కలసి ఆదివారం.పూజ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ... సుందరకాండ చిత్రం విడుదలైన సందర్భంగా హీరో నారా రోహిత్ కి చిత్ర యూనిట్ సభ్యులకి శుభాకంక్షాలు తెలిజేశారు. అలాగే గణనాధుని ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం చల్లని పాలన కొనసాగిస్తుందని అలాగే రాష్ట్రంలో సూపర్ సిక్స్... సూపర్ హిట్...అయిందన్నారు. ప్రజలందరి జీవితాలలో విఘ్నాలు తొలగిపోయి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మన్నవమోహనకృష్ణ కోరారు. నారా రోహిత్ మాట్లాడుతూ నాకు ఘనంగా స్వాగతం పలికిన మన్నవ మోహన కృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేసారు. అదే విధంగా సుందరాకాండ చిత్రాన్ని ఇంతగా అందరిస్తున్న ప్రేక్షక దేవుళ్ళకు ధన్యవాదాలు తెలిపారు.

## అందాల ఆరబోత, ఆపై బుకింగ్..!

(మొదటి పేజీ తరువాయి)

దశాబ్దాల కిందట అవతలి వ్యక్తి పలుకులను వినిపించే ఫోన్ ఓ అద్భుతం. ఇప్పుడు అదే ఫోన్ ఎన్నో మహాద్భుతాలకు వేదికవుతోంది. ఫొటో క్లిక్ మనిపించి సుదూర ప్రాంతాలకు సైతం పోస్ట్ చేయగలిగే పరిజ్ఞానం వాట్సాప్. అయితే ఇదే వాట్సాప్ అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారిపోయింది. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో చాటుమాటు రాసలీలలకు ఇది సులువైన హైటెక్ మార్గమైంది.

**వాట్సాప్ వేదికగా బుకింగ్‌లు..**

నిశబ్ద విప్లవానికి ఓ ప్రతీక వాట్సాప్. మంచైనా, చెడైనా దేనినైనా ఇట్టే చేరవేయగల ఓ సమాచార వేదిక అది. ఫొటోలను చిటికెలో చేరవేయగల ఓ సూపర్ ఫాస్ట్ సాధనం. కాగా ఇది ఉమ్మడి గుంటూరు జిల్లాలో హైటెక్ రాసలీలల యంత్రంలా మారిపోయింది. నానాటికీ విస్తరిస్తున్న పల్నాడు, గుంటూరులో చాటు మాటు అసాంఘిక కార్యకలాపాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. జిల్లాలోని కొన్ని నివాస గృహాల్లో ఎప్పటి నుంచో రాసలీలలు సాగుతున్నాయన్నది అంగీకరించాల్సిన విషయమే..! అయితే ఇప్పటి వరకూ ఇది నేరుగా బేరసారాలతోనే సాగిపోయింది. ఇప్పుడు సీన్ మారింది. శ్రమ తగ్గింది. ఈ కార్యకలాపాలు కూడా సులువైన హైటెక్ మార్గాన్ని ఎంచుకున్నాయి. ఇదే వృత్తిగా వ్యాపార లావాదేవీలు సాగించే కొందరు వ్యక్తులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన వాట్సాప్ ను వేదిక చేసుకున్నారు.

**పదుల సంఖ్యలో గ్రూపులు..!**

విటులను ఆకర్షించి వల వేసేందుకు వాట్సాప్ గ్రూపులు కదం తొక్కుతున్నాయి. కొందరు నిర్వాహకులు పాత కష్టమర్లను ఆసరాగా చేసుకుని తమ వ్యాపార సామ్రాజ్యాన్ని "మూడు బేరాలు, ఆరుగురు విటులు" అన్న చందంగా విస్తరిస్తున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట, గుంటూరు నగరంలో ఇలా పదుల సంఖ్యలో వాట్సావ్ గ్రూపులను క్రియేట్ చేసినట్లు సమాచారం. ఎవరైనా ఒక్కసారి గ్రూప్ లోకి వచ్చి చేరితే ఇక రోజూ అందమైన అమ్మాయిల ఫొటోలు వారి సెల్ ఫోన్లలోకి వచ్చి చేరుతూ ఉంటాయి. ఆకర్షితులైతే వాట్సాప్ లో చాట్ చేస్తే సరి. అమ్మాయి ఫొటోను ఎంపిక చేసుకుంటే ఆ తర్వాత నిర్వాహకులు బేరసారాల్లోకి దించేస్తారు. అంతా సవ్యంగా సాగి బేరం కుదిరితే ప్లేస్ ఎవరు చెప్పినా ఓకే. ఇందుకోసం కొన్ని ప్రత్యేక గృహాలు, లాడ్జి లు సైతం ఏర్పాటై ఉండటం గమనార్హం.


**లాడ్జిల్లో బహిరంగంగా.. గృహాల్లో గుట్టుచప్పుడు కాకుండా..**

గుంటూరు నగరంలోని చాలా వరకు ఓయో రూమ్స్, లాడ్జిల్లో వ్యభిచారం బహిరంగంగానే జరుగుతుంది. గంటల వ్యాపారం కావడంతో నిర్వాహకులు ఎలాంటి గుర్తింపు మరెలాంటి నిబంధనలు పాటించకుండానే రూం లు ఇచ్చేస్తున్నారు. మైనర్లకు సైతం ఈ వ్యాపారానికి లాడ్జి లు ఇస్తున్నారంటే పరిస్థితి ఏంటనేది అర్థం చేసుకోవచ్చు. గుంటూరులోని అనేక లాడ్జిలు మందు త్రాగడానికి రూము లు ఇస్తారు అని అదే మగువల కోసం మాత్రం ఖచ్చితంగా రూములు ఇస్తారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని లాడ్జి లు స్థానిక పోలీసుల కనుసన్నల్లో జరుగుతున్నాయానే ఆరోపణలు లేకపోలేదు. ఇక పల్నాడు జిల్లా నరసరావుపేట లో స్పా ముసుగులో వ్యభిచారం చేయిస్తూ చాటు మాటు రాసలీలలు సాగిస్తున్నారని సమాచారం. ఒక్క నరసరావుపేట లోనే కాకుండా జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ తంతు కొనసాగుతుందని పలువురు చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనా ఉమ్మడి గుంటూరు జిల్లాల ఎస్పీలు ఈ విషయంపై దృష్టి సారిస్తేనే పరిస్థితి మెరుగుపడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## యధావిధిగా పెన్షన్లు చెల్లింపులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పెన్షన్ పంపిణీ గత నెలలో చేసిన విధంగానే నేడు కూడా చేస్తామని డిఆర్డిఏ సిఈవో తెలిపారు.పూర్తి పెన్షన్ మొత్తం ఇప్పటికే గ్రామ/వార్డు సచివాలయాలకు విడుదల చేశామన్నారు.. సెప్టెంబర్ 1వ తేదీన అన్ని పెన్షన్లు విడుదల చేస్తారు.. పెన్షన్ పంపిణీ కూడా గత నెలలో వారు ఏ మొత్తం తీసుకున్నారో అదే మొత్తం పెన్షన్ దారులకు అందజేయపడుతుందన్నారు. నగదు మొత్తంలో కూడా ఎటువంటి మార్పులు ఉండవు. రూ. 15,/వేలు రూ10/-. వేలు/రూ. 6, వేలు/ రూ 4,/వేల చొప్పున యధావిధిగా అందజేస్తారు. అప్పీల్ చేసినవారికీ, ఇంకా అప్పీల్ చేయవలసినవారికీ పెన్షన్లు జమ చేస్తామన్నారు. అప్పీల్ చేసేందుకు ఇంకా సమయం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మొబైల్ యాప్‌లో చెల్లింపుల కోసం అవసరమైన మార్పులు చేస్తామని చెప్పారు.. ఆఫ్‌లైన్ ప్రాంతాల్లో పెన్షన్ పంపిణీ బాధ్యత వహించే సిబ్బంది డేటాను మళ్లీ డౌన్‌లోడ్ చేసుకో వాలని కోరారు. ఈ సమాచారం అన్ని పెన్షన్ పంపిణీ అధికారులకు అందజేయాలని కోరారు.

## ఆరుద్ర అభ్యుదయ రచనలు ఆదర్శం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** అభ్యుదయ కవి ఆరుద్ర రచనలు సమాజానికి ఆదర్శమని, మార్గదర్శకత్వమని పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ప్రతినిధులు తెలిపారు. ఆదివారం పెదకూరపాడు లో ఆరుద్ర శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వారు మాట్లాడుతూ సమగ్రత, శాస్త్రీయత, స్పష్టత, వినమ్రత ఆరుద్ర రచనలలో ఉంటాయన్నారు. నిరంతరం శ్రమజీవులకు మహిళలకు గౌరవం ఇచ్చిన ఎన్నో రచనలు గేయాలు రచించాడన్నారు. తెలుగు సాహిత్య చరిత్రకు పునాదులు వేసిన వ్యక్తి ఆరుద్ర అన్నారు. వామపక్ష దృక్పథంతో అనేక రంగాల్లో సామాజిక పరిణామ చరిత్రను అక్షరబద్ధం చేయడానికి చివరిదాకా అంకితమయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాకవి దర్శి శేషారావు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ గుప్తా వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు,పొట్టి సత్యనారాయణ,షేక్ బాబు, ఏ సంజీవరావు,కే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి

# ప్రతి ఒక్కరు ముందుకు రావాలి




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి ముందుకు ప్రతి ఒక్కరు రావాలని ఒకరి నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించవచ్చని గుంటూరు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ దేవిరెడ్డి కిరణ్మై అన్నారు. భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ,మేరా యువ భారత్, గుంటూరు అనుబంధ సంస్థ జన చైతన్య సమితి ఆధ్వర్యంలో 40వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల గోడ పత్రికలను గుంటూరులో ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ ఆగష్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ ఎనిమిదవ తేదీ వరకు జరుగుతున్న నేత్ర దాన పక్షోత్సవాల సందర్భముగా నేత్రదానం,అంధత్వంపై అవగాహన నిర్వహించడంతో పాటు కంటి సమస్యలు రాకుండా ప్రజలను చైతన్య పర్చటమే లక్ష్యంగా జన చైతన్య సమితి బృందం ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. గుంటూరు,పల్నాడు జిల్లాలో విస్తృత స్థాయిలో నేత్రాలపై ప్రభుత్వంతో పాటు స్వచ్చంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వె లితోటి అనిల్ కుమార్ అన్నారు. జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ మరణాంతరం తమ నేత్రాలను దానం చేసినచో నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్న వారికి తిరిగి మరల కంటిచూపును ప్రసాదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సహృదయ సేవా సంఘం అధ్యక్షులు రవీంద్ర,నవ చైతన్య సంఘం అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో అబ్కారీ శాఖ అధికారులు..

### విద్యార్థుల బంగారు భవిష్యత్తుపై అబ్కారి శాఖ నీలి నీడలు..
### బాల్యాన్ని చిదిమేస్తున్న మత్తు పదార్థాలు..

**గుంటూరు,మేజర్ న్యూస్ :** అబ్కారి శాఖ అధికారులు, సిబ్బంది రోజురోజుకు వ్యవహరిస్తున్న తీరుతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకొని, వారి బాల్యాన్ని ప్రమాదపు అంచులలోకి పడవేస్తున్నాయని పలువురు తల్లిదండ్రులతోపాటు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినప్పటికీ ఇటీవల జరుగుతున్న వరుస సంఘటనలను పరిశీలించినట్లయితే మత్తు పదార్థాల సరఫరా, వినియోగంలో ఎక్కువ భాగం యువత, విద్యార్థుల ద్వారా జరుగుతున్నట్లు తేటతెలమవుతుంది. ఇందుకు సంబంధించి ఆయా పాఠశాలల యజమానుల తీరుతెన్నులతో విద్యా వ్యవస్థ కూడా ప్రశ్నార్ధకంగా మారింది. అబ్కారి శాఖ పర్యవేక్షణ కొరవడడంతోపాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపంతో చిన్నతనంలోనే మద్యానికి, మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును భావితరాలు ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నాయి. ఇప్పటికైనా అబ్కారి శాఖ అధికారులు, సిబ్బంది తమ మత్తు వదిలి దాబాలు, రెస్టారెంట్లు, లాడ్జిలు, హోటల్లు, విద్యా సంస్థలు, చిన్నపాటి దుకాణాలు, అధికంగా విద్యార్థులు గుమ్మిగూడిన ప్రాంతాలను గుర్తించి కఠిన చర్యలు అమలు చేసి, చిన్నారులకు మద్యం విక్రయాలను నిషేధించి, మత్తు పదార్థాల సరఫరాను అరికట్టడంతోపాటు చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బంగారపు బాట వేస్తారని తల్లిదండ్రులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బతుకు బండికి వెన్నుదన్ను

(మొదటి పేజీ తరువాయి)

తోపుడు బండ్లు, విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య సహకారంతో ఒక్కొక్క తోపుడు బండి రూ.10 వేలు, ఇస్త్రీ బండి రూ.15 వేలతో సమకూర్చారు. వీటిని లబ్దిదారులకు అందించిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల ద్వారా వారి జీవనం సాఫీగా కొనసాగుతుందని తెలిపారు. పేదలకు తన వంతు సాయం అందించాలనే మంచి గుణం కలిగి ఉండటం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల జీవనోపాధి పెంచేందుకు ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో వీధి వ్యాపారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పీ4 కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒక తోపుడు బండి ద్వారా ప్రతి రోజూ కుటుంబాన్ని పోషించుకునే ఆత్మస్థైర్యం కలుగుతుందని అన్నారు. సాయాన్ని అందుకున్న వీధి వ్యాపారులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం రుణాలందించి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. మార్ట్ ల ఏర్పాటు ద్వారా మహిళలు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో వేముల శ్రీను, చల్లా ఆంజనేయ ప్రసాద్, వహీద్, వాకా వీరారెడ్డి, రవి, అర్జున్, ముసలయ్య, నరేంద్ర, అచ్చి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బోధి పాఠశాలలో ఘనంగా గణపతి ఉత్సవాలు

**– వైభవంగా విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు**





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో ఐదు రోజుల పాటు గణపతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహెూల్లాసాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమిష్టిగా పాల్గొని ఈ వేడుకలను మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. చివరి రోజున ప్రత్యేక పూజలు, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శివతాండవం, కొలాటం,సాంప్రదాయ నృత్యాలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించగా, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక వైభవం మాత్రమే కాకుండా సామాజిక సేవా స్ఫూర్తి కూడా ప్రతిఫలించడానికి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో అందరు విద్యార్థులు పాల్గొని వినాయకుడి ఆశీస్సులు పొందారు.విద్యార్థులు భక్తి భావంతో పాటలు, నృత్యాలు సమర్పించగా, ఉపాధ్యాయులు వారికి ప్రోత్సాహం అందించారు. పాఠశాల ప్రాంగణమంతా పూలతో, అలంకరణలతో నిండిపోవడంతో ఉత్సవ వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరికి గణనాధుని పట్ల భక్తి, ఐకమత్యం, ఆనందం స్పష్టంగా కనిపించింది. చివరి రోజున శోభాయాత్రగా గణపతిని నిమజ్జనం చేసి, కార్యక్రమాలకు శుభముఖం పలికారు. ఈ గణపతి ఉత్సవాలు అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచాయి.

## ఎరువులు కొరతలేకుండా
# కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లలో ఖరీఫ్ పంట సాగుచేస్తున్న రైతులకు ఎరువులు కొరత లేకుండా సకాలంలో సరఫరా అయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలు వివిధ రకాలైన ఆటుపోట్లును సైతం లెక్కచేయకుండా వ్యవసాయం చేస్తూ దేశానికి వెన్నుముకాగా రైతులు నిలుస్తున్నారని ఎరువులు కొరత లేకుండా అందించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వం ఉందన్నారు. ఎరువుల డిమాండ్ నేపథ్యంలో జిల్లాలో కొంతమంది డీలర్లు, వ్యాపారులు వీటినీ కృత్రిమ కొరత ను సృష్టిస్తూ అధిక రేట్లకు విక్రయిస్తూ గల్లా పెట్టెలు నింపుకుంటున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయని ఆయన తెలిపారు. మరి కొంతమంది యూరియా కట్ట కావాలంటే అదనంగా పురుగు మందులు డబ్బా కొనుగోలు చేయాలని చెబుతున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా కొంతమంది వ్యాపారులు ఎరువులు సరిహద్దులు దాటించి తెలంగాణలో అధిక ధరకు అమ్ముతున్నట్లుగా తెలుస్తోందని ఇటువంటి వారిపై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు దుకాణాలు, గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తూ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నప్పటికీ కొంతమంది మాత్రం ఇవేమీ లెక్కచేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నరని ఆయన తెలిపారు. ఏదేమైనప్పటికీ జిల్లాలో రైతులకు ఎరువలు కొరతలేకుండా సకాలంలో సరఫరా చేయాలని ఆయన కోరారు.

# విఘ్న వారణం - విశ్వ కారణం

**– విఘ్న నాయకుడికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విశిష్ట పూజలు**





**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** సమస్త వేదాలకు మూలమైన ఓంకార రూపం.. సకల దేవతా సమిష్టి స్వరూపం.. సర్వ విఘ్న సంహారం.. మహా గణపతి అవతారం" అని శాసన మండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే ఆయన అనాదిగా "విఘ్నవారణం – విశ్వకారణం" అంటూ విశ్వజనులచే విశిష్టమైన ఆది పూజలు అందు కుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

గుంటూరులో వినాయక చవితి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన ప్రత్యేక మండపాలలో అనేక రూపాలలో కొలువైన బొజ్జ గణపయ్యను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి దర్శించుకున్నారు. అరండల్‌పేటలో బార్ కౌన్సిల్ మెంబర్ వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి నేతృత్వంలో పరిహార్ యూత్ గణేష్ ఉత్సవ్ సర్కిల్, కొరిటపాడులో కార్పొరేటర్ యక్కల మారుతీ కోటి లింగారెడ్డి నేతృత్వంలో కొరిటపాడు యూత్, నెహ్రూనగర్‌లో గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్, శ్రీ శ్రీ వంసిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్, ఆర్టీసీ కాలనీలో కార్పొరేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శేషగిరి పవన్‌కుమార్ నేతృత్వంలోని కార్మిక సంక్షేమ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, ఆర్ అగ్రహారంలో వైసీపీ నేత టీఎల్వీ వీరాంజనేయులు ఆధ్వర్యంలో, ఏటీ అగ్రహారంలో కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి, శ్రీరామ్ నగర్‌లో షేక్ రోషన్ నేతృత్వంలో స్థానికులు ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వమే గణేశ తత్వమని పేర్కొన్నారు. సర్వత్రా సమంగా వ్యాపించిన ఏకీకృత చైతన్యమే ఏకదంత వినాయకుడని తెలిపారు. అందరూ సమదృష్టిని అలవరచుకోవాలని చెప్పే సమిష్టి తత్వం అదేనన్నారు. వ్యక్తిలో శక్తిని, వ్యవస్థలో స్ఫూర్తిని నింపే సద్గుణ గణాలకు అధిపతి గణపతి అన్నారు. విఘ్నాన్నే ఆయుధంగా ప్రయోగించి ఏ కార్యాన్నైనా సానుకూలం చేయగల విజ్ఞుడు విఘ్ననాయకుడని లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డితో పాటు షేక్ మస్తాన్‌వలి, గులాం రసూల్, బత్తుల దేవానంద్, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, యర్రం కృష్ణారెడ్డి, కౌండిన్య, రేజేటి నవీన్, సుబ్బరాజు, వార్డు అధ్యక్షుడు రామదాస్, సిద్దుల శ్రీనివాసరావు, కోటి, వనజాక్షి, సీతారామిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బతుకు బండికి వెన్నుదన్ను

**– పేదలకు చేతనైనంతలో సాయమందిద్దాం**
**– సమాజ సేవకు ముందుకు రావడం అభినందనీయం**
**– తోపుడు బండ్లు, విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**
**– సహకారం అందించిన మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య**



**గుంటూరు నగర ప్రతినిధి :** నిరుపేదలకు అందే చిరుసాయం వారి జీవితాలకు ఆధారంగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరు నగరంలో డీఎస్ నగర్ లో ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య సహకారంతో ఒక్కొక్క తోపుడు బండి రూ. 10 వేలు, ఇస్త్రీ బండి రూ. 15 వేలతో సమకూర్చారు. వీటిని లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల ద్వారా వారి జీవనం సాఫీగా కొనసాగుతుందని తెలిపారు. పేదలకు తన వంతు సాయం అందించాలనే మంచి గుణం కలిగి ఉండటం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల జీవనోపాధి పెంచేందుకు ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో వీధి వ్యాపారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పీ4 కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒక తోపుడు బండి ద్వారా ప్రతి రోజూ కుటుంబాన్ని పోషించుకునే ఆత్మస్థైర్యం కలుగుతుందని అన్నారు. సాయాన్ని అందుకున్న వీధి వ్యాపారులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం రుణాలందించి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. మార్ట్ ల ఏర్పాటు ద్వారా మహిళలు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో వేముల శ్రీను, చల్లా ఆంజనేయ ప్రసాద్, వహీద్, వాకా వీరారెడ్డి, రవి, అర్జున్, ముసలయ్య, నరేంద్ర, అచ్చి కిరణ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని జిల్లా సిపిఐ కార్యదర్శి కోటా మాలాద్రి పేర్కొన్నారు ఆదివారం పెదకాకాని మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో పర్యటించి పలు ప్రజా సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ సర్టిఫికెట్లు వారికి ఇస్తూ ఉండేవారన్నారు అయితే ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బుడగ జంగాలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రంలు ఇవ్వకపోవడం వలన వారి పిల్లల చదువులకు ఆటంకం ఏర్పడి నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంతే కాకుండా వారికి ఇండ్లు లేకపోవడం వలనవారు నివసించే కాలనీ ప్రక్కన వేసిన లేఔట్లలోనీ కాళీ స్థలాలలో తలదాచుకొనుట కొరకు పట్టాలతో గుడ్డ ముక్కలతో గుడారాలు నిర్మించుకొని ఆ గుడారాలలో తలదాచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు ఇవ్వటంతో పాటు గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని ఇప్పటికైనా నిరుపేదలైన బుడగ జంగాల కాలనీ వాసులకు వెంటనే మూడు సెంట్ల స్థలం కేటాయించడంతోపాటు ఐదు లక్షలతో ప్రభుత్వమే గృహ నిర్మాణం చేపట్టి గృహం నిర్మించి బుడగ జంగాలను ఆదుకోవడంతోపాటు ఎస్సీ కులానికి సంబంధించిన బుడగ కులాలకు ఎస్సీ దుర్వీకరణ పత్రం అందించే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్ వెనిగండ్ల సిపిఐ కార్యదర్శి షేక్ బాజీదు సహాయ కార్యదర్శి సొలస వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## ఐఆర్ పిఎఫ్ఎస్ అధికారి
# మధుసూదనరావుకు ఘనంగా వీడ్కోలు




**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఫ్) శాఖలో మధుసూదనరావు అందించిన సేవలు సాటిలేనివని ఆర్పీఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ షణ్ముగం వడివేలు పేర్కొన్నారు. ఆదివారం పట్టాభిపురంలోని డి. ఆర్. ఎం కార్యాలయంలో జరిగిన డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ గోళ్లమూడి మధుసూదనరావు ఉద్యోగ విరమణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దీనికి అసిస్టెంట్ కమిషనర్ శైలేష్ కుమార్ అధ్యక్షత వహించారు. వడివేలు మాట్లాడుతూ శాఖ పరంగామధుసూదనరావు కు దక్కినన్ని అవార్డులు, రివార్డులు మరే అధికారికి దక్కలేదన్నారు. మధు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ యేడాది ఆయనకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ లభించటం శాఖకు గర్వ కారణమన్నారు.

డిప్యూటీ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి. తోకల మాటాడుతూ విధి నిర్వహణలో సమర్థత, విశ్వసనీయత, దక్షత ఉంటే ఏ అధికారైనా తప్పక రాణిస్తారన్నారు. డిపార్ట్మెంట్ లో మధుసూదనరావు తన శక్తిమేర పనిచేసి మంచి గుర్తింపు పొందారని కొనియాడారు.

రిటైర్డ్ అధికారి మధుసూదనరావు మాట్లాడుతూ కష్టపడితే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఉద్యోగులు అందించిన సహకారం మరువలేనన్నారు. విధి నిర్వహణలో మధుసూదనరావు చూపిన ప్రతిభ, నైపుణ్యాన్ని వివిధ ఉద్యోగులు ప్రశంసించారు.

ఈ సందర్భంగా మధుసూదన రావును పెద్ద ఎత్తున సన్మానించారు. అనంతరం మధుసూదనరావు దంపతులను మేళతాళాలతో టాపు లేని జీపులో ఊరేగించి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఎఫ్ అధికారులు శైలేష్, పవన్ సింగ్, చెంచయ్య, మర్రి సాంబశివరావు, అక్కేశ్వరరావు, మురళికృష్ణ, రవిశంకర్, చంద్రశేఖర్, దుర్గా ప్రసాద్, నారాయణ కుటుంబ సభ్యులు గోళ్లమూడి భాస్కరరావు, శ్రీనివాస్, సుశీల, బోడెపూడి అనిల్, జ్యోతి, గుమ్మడి సుబ్బారావు, భార్గవి పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 1.46 కోట్ల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**– గుంటూరు జిల్లాలో 5.85 లక్షల మందికి, తెనాలిలో 83 వేల మందికి**

**– సెప్టెంబర్ 15లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి – మంత్రి నాదెండ్ల**



**తెనాలి, మేజర్ న్యూస్ :** నిజాయితీ లేని గత ప్రభుత్వ దుష్ట ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం నందివెలుగులో మంత్రి నాదెండ్ల మనోహర్, గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి 46 లక్షల మందికి స్మార్ట్ కార్డ్ సేవలు అందిస్తున్నాము. తద్వారా రాష్ట్రంలోనే నాలుగు కోట్ల మందికి పైగా ప్రజలకు రేషన్ కార్డు సేవలు అందుబాటులోకి వస్తున్నాయి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వాలు ప్రజలకు సంక్షేమ పథకాలు పుష్కలంగా అందుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. మహిళలకు దీపం–2 పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పిన హామీ ప్రకారం అందరికీ సిలిండర్ల సబ్సిడీ అందజేస్తున్నాము అని వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. అర్హులైన లబ్ధిదారులు గుర్తించే విషయంలో రాజకీయాలకు అ–తీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దామన్నారు.

ప్రతి ఇంటికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. గత మూడు నెలలుగా 65 సంవత్సరముల పైబడిన వృద్ధులు, వికలాంగులకు ప్రతినెల ఐదు రోజులు ముందుగా వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందజేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 15 లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి చేస్తాం అన్నారు. కార్డులోని క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే లబ్ధిదారుడు ఎప్పుడు సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే ప్రభుత్వానికి చేరుతుంది. రాష్ట్రంలోని 29 వేల చౌక ధర దుకాణాల ద్వారా కందిపప్పు, పామాయిల్, గోధుమలు ప్రజలకు అవసరాన్ని బట్టి పంపిణీ చేస్తున్నాం అన్నారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967 ద్వారా సంప్రదించవచ్చు. పోర్టబులిటీ సౌకర్యం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు పొందవచ్చు అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా స్మార్ట్ కార్డులను ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా అమలులోకి తీసుకొస్తున్నాం. అలాగే పెన్షన్లు రూ. 4వేలను అందించడం అనేది యావత్ దేశంలో ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతుంది.

తల్లికి వందనం ద్వారా ఒకే రోజున రూ. పదివేల కోట్లను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది. అన్నదాత సుఖీభవ ద్వారా దాదాపు రూ. 3,175 వేల కోట్లకు పైగా నగదు రైతులకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. వీటికి తోడు అభివృద్ధి ఎక్కడా ఆగకుండా అమరావతి, పోలవరం గాని, రాష్ట్రంలో రోడ్లు మరమ్మతులు, నిర్మాణాలు గానీ చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. ఎన్నికలకు ముందు మేము తెనాలి నియోజకవర్గం నందివెలుగులోకి రావాలంటే ఎంత ఇబ్బంది పడ్డామో మాకు, మనోహర్ కి బాగా తెలుసు. కానీ ఇవాళ రోడ్లు ఎలా ఉన్నాయనేది ఒకసారి అందరూ గమనించాలి. ఇలా అన్ని వర్గాలను మెప్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

# ప్రతి ఒక్కరికి మహా గణపతి ఆశీస్సులు ఉండాలి

**– గుంటూరు పశ్చిమ, ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదివారం నియోజకవర్గంలో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించారు.

ప్రధానంగా 38వ డివిజన్ బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్, 39వ డివిజన్ మారుతి నగర్, గుజ్జనగుండ్ల సెంటర్, ఉద్యోగనగర్ తదితర ప్రాంతాల్లోని గణపతి మండపాల్లో ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం బృందావన్ గార్డెన్స్, గుజ్జనగుండ్ల సెంటర్, 31వ డివిజన్ ఏటి అగ్రహారం జీరో లైన్, 30వ డివిజన్ ఏటి అగ్రహారం 7వ లైన్‌లలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... "నియోజకవర్గంలో జరుగుతున్న శుభ్రతా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలను మెరుగుపరుస్తున్నాయి. గణపతి ఆశీస్సులతో గుంటూరు పశ్చిమ మరింత ముందుకు సాగుతుంది'' అని పేర్కొన్నారు.



# కరెంట్ షాక్‌తో కూలీ మృతి

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుదాఘాతంతో బీహార్‌కు చెందిన కూలీ మతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన ఓం ప్రకాష్(41) నాలుగేళ్లుగా మండలంలోని ఖాజీపేటలోని ప్లాస్టిక్ రీసైక్లింగ్ కంపెనీలో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం కంపెనీలోని డ్రైయ్యర్‌ను శుభ్రం చేస్తుంగా విద్యుదాఘాతానికి గురై వెనక్కు పడడంతో తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని తెనాలిలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మతిచెందినట్టు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాచవరం మండలం వైసిపి నూతన కమిటీ ఎంపిక

**మాచవరం మేజర్ న్యూస్ :** వైయస్సార్ పార్టీ మాచవరం మండలం నూతన కమిటీని ఏర్పాటు చేసింది మొత్తం ఇందులో 25 మంది నీ ఎంపిక చేస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం నుండి శనివారం ప్రకటనవిడుదల చేశారు. మాచవరం మండల వైసీపీ వైస్ ప్రెసిడెంట్‌గా చింతా పుల్లారెడ్డి గుమ్మ హుస్సేనయ్య జనరల్ సెక్రటరీగా ముండ్లపాటి రాము చల్లగుండ్ల రాంబాబు తిక్క నాగేశ్వరరావు షేక్ అబ్దుల్ భాష సెక్రటరీగా అనంగి వెంకటేశ్వర్లు పిక్కిలి కొండలు, గుంటూరు జానీ భాష మారం బ్రహ్మారెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్గా తండు కాసులు. తో పాటు 14 మంది మెంబర్లను ఎంపిక చేశారు ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ మద్దు ప్రసాద్ తో పాటు పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎల్ఎస్ఆర్

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినాయక చవితి 4వరోజు పట్టణ సమీపంలోని విఠం రాజుపల్లి లో గల వీరప్పనేని నగర్ నందు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలు ప్రత్యేకంగా నిలిచాయి. మండపాలను సందర్శించి వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లగడపాటి శ్రీనివాస్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు . అనంతరం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరూ టిడిపి కార్యకర్తలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి షేక్ జానీ,నూజెండ్లమండలం తెలుగు యువత అధ్యక్షులు వంకాయలపాటి కృష్ణ, పట్టణ తెలుగు యువతఅధ్యక్షులు బొట్లగుంటశ్రీను, వడ్డెర సంఘం నాయకుడు పున్నయ్య, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా, sc సెల్ కొమ్మ మరి బాబు, తెలుగు యువత వల్లెపు గోపి , గ్రామ ప్రజలు, మహిళలు, కమిటీ సభ్యులుపాల్గొన్నారు.



# మాచవరం ఆర్యవైశ్య సంఘం వినాయకుని నిమజ్జనాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :**

మాచవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వర మహరాజును ఆదివారం ప్రత్యేక వాహనంపై ఏర్పాటుచేసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి చిన్నారులు పెద్దలు మహిళలు అందరూ కలిసి నాగార్జునసాగర్ లో నిమజ్జనా కార్యక్రం నిర్వహించారు ఈ సందర్భంగా జై బోలో గణేష్ మహరాజ్కీజై అంటూ నినాదాలతో నాగార్జున సాగర్ హెూరెత్తిపోయింది అనంతరం అన్న ప్రసాధము కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు చిటిప్రోలు నరసింహారావు,పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, పెద్దలు ,యువజన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# వికలాంగుల మహాగర్జన విజయవంతం చేయాలని పిలుపు

**దుర్గి మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని దుర్గి ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ ముటుకూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు మాచర్ల సురేష్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పులిమెల్ల అన్నారావు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం మంద కృష్ణమాదిగ గత 18 ఏళ్లుగా నిరంతరం పోరాడారు. అప్పట్లో 200 రూపాయల నుంచి ఈరోజు 6000 రూపాయల వరకు వికలాంగులకు పింఛన్ పెరగడం ఆయన కృషి ఫలితమే అన్నారు. వికలాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం, ఆత్మవిశ్వాసం తెచ్చిపెట్టింది ఆయన పోరాటమే అని అభిప్రాయపడ్డారు. అలాగే ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లో జరగబోయే వికలాంగుల మహాగర్జన సభ"లో దుర్గి మండలం నుంచి వేలాదిమంది వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రవీంద్ర, మాచర్ల యోహాను, మాచర్ల ప్రభాకర్, ప్రభాకర్ రావు, మాచర్ల పెద్దతాత యోహాను, లింగేశ్వరరావు (వాటర్ ప్లాంట్), మాచర్ల లోధర్ బాబు, ఇరికి నాగేశ్వరరావు, కుక్కమూడి ఆలీ, కుక్కమూడి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఫ్రెండ్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో "2"వ గణపతి మహెూత్సవములు



**గుంటూరు,విద్య మేజర్ న్యూస్:** గుంటూరు సంగడిగుంట ఎల్లార్ కాలనీ ఏడవ లైన్ గణేష్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గణనాథుడు రెండవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 17 డివిజన్ టిడిపి అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాస రావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవంలో భాగంగా భారీ ఊరేగింపు కార్యక్రమం మరియు లడ్డు వేలం పాట జరుగుతుందని తెలిపారు. అలాగే"1200" మంది భక్తులకు అన్న ప్రసాదం అందించారు. గణేష్ ఫ్రెండ్ సర్కిల్ యూత్ ఆ గణనాథుడి యొక్క ఆశీస్సులు ఈ పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా మెండుగా ఉండాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న, భక్తులకు గణేష్ ఫ్రెండ్ సర్కిల్ టీం ప్రకాష్,వెంకటేష్,సాయిరాం, వంశీ ,సాయి కోటేశ్వరరావు , పాల్గొని వచ్చిన ప్రతి భక్తుడికి అభినందనలు తెలిపారు.

# పెన్షన్ పంపిణీ గత నెలలో చేసిన విధంగానే నిర్వహించబడుతుంది

**వినుకొండ మేజర్ న్యూస్ :**



పూర్తి పెన్షన్ మొత్తం ఇప్పటికే గ్రామ/వార్డు సచివాలయాలకు విడుదల చేయబడింది.

సెప్టెంబర్ 1వ తేదీన అన్ని పెన్షన్లు విడుదల చేయబడతాయి. పెన్షన్ పంపిణీ కూడా గత నెలలో వారు ఏ మొత్తం తీసుకున్నారో అదే మొత్తం కూడా వాళ్ళందరికీ కూడా ఇవ్వబడుతుంది నగదు మొత్తంలో కూడా ఎటువంటి మార్పులు ఉండవు.

15,000/ 10,000/ 6,000/ 4,000/ యధావిధిగాని పాత అమౌంట్ వారికి పంపిణీ చేయబడుతుంది.

అప్పీల్ చేసినవారికీ, ఇంకా అప్పీల్ చేయవలసినవారికీ పెన్షన్లు జమ చేయబడతాయి


# కుష్టు వ్యాధి గ్రస్తులకు రోటరీ క్లబ్ ఆర్థిక సహాయం



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మోరంపూడి లో గల గ్రేటనాల్డ్ స లో కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆదివారం బెడ్లు, దిండులు ,దుప్పట్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంటపురం గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ పాల్గొని వ్యాధిగ్రస్తులకు అందజేశారు .తదనంతరం రాంప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో తమవంతుగా సేవా కార్యక్రమాలను అందించడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో ఎన్నో సేవలు చేశామని ,రోటరీ కార్యక్రమాలను మరింతగా ప్రజలకు తీసుకెళ్లాల నీ, ప్రజలకు సేవ చేసే పుణ్యం ఉంటుందన్నారు. గ్రేట నాల్స్ వంగర హేమచంద్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సేవలు చేయాలంటే ఈ రోజుల్లో ఎంతో ఇబ్బందిగా ఉందని, రాజకీయ ప్రమేయం ఉన్నందువలన కొన్ని ఇబ్బందులు పడుతున్నామన్నారు. రెండు దశాబ్దాలపై నుండి గ్రేటనాల్టేస్. లో కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలు చేస్తూ వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర పూర్ణచంద్, క్లబ్ ప్రెసిడెంట్ ఎన్.వెంకటేశ్వరరావు, సెక్రెటరీ వెంకటనారాయణ ,క్లబ్ సభ్యులు గ్రేటనాల్టస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద అన్నదానం ప్రారంభించిన జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా లిప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గణనాధుల విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాదాలను ప్రారంభించారు. ఆదివారం పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. లిఅనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారి ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విగ్రహ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు, భక్తులు ,స్థానికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# పారదర్శకతను కోల్పోతున్న ఎన్నికల కమిషన్

**– జవాబు దారితనం ఏది**

**– డాక్టర్ సిహెచ్ దివాకర్ బాబు, న్యాయ కోవిదులు**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం గత దశాబ్ద కాలంగా స్వయం ప్రతిపత్తిని కోల్పోతూ పారదర్శకంగా జవాబు దారీతనంతో వ్యవహరించడం లేదని ప్రముఖ న్యాయ కోవిదులు, సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. దివాకర్ బాబు పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ ఆదివారం రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగం – భారత ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తి అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురు దత్ అధ్యక్షత వహించారు. డా. సి. హెచ్. దివాకర్ బాబు ప్రసంగిస్తూ రాజ్యాంగం పై నమ్మకం, విశ్వాసం లేని వాళ్ళు నేడు పాలకులుగా కొనసాగుతూ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. భారత ఎన్నికల కమిషన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తినీ తొలగించి, ఆ స్థానంలో మరో కేంద్రమంత్రిని పెట్టడం ద్వారా ఎన్నికల కమిషన్ స్వతంత్రం ను కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. బీహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా 65 లక్షల ఓట్లను తొలగించడం, ఆధార్ కార్డును పరిగణనలోకి తీసుకోకుండా జనన ధ్రువీకరణ లాంటి పత్రాలను కోరడం హాస్యాస్పదమన్నారు. అత్యధికులు బీహార్ నుండి వలస కార్మికులుగా పలు రాష్ట్రాలకు వలసలు పోతున్న స్థితిని ఎన్నికల కమిషన్ పరిగణలోకి తీసుకోకపోవడం విచారకరమన్నారు. 2014లో దాదాపు 72 శాతం మంది దేశవ్యాప్తంగా ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయని భావిస్తే నేడు 64 శాతం కు తగ్గిందన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు 50 సంవత్సరాలు పైబడిన వారిలో 90 శాతం మందికి లేవని, మరో వైపు 99 శాతం జనాభాకు ఆధార్ కార్డు అందుబాటులో ఉందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 100 కోట్లకు పైగా ఓటర్లు ఉన్న భారతదేశంలో ఎన్నికల కమిషన్‌కు దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సొంత సిబ్బంది ఉండాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛంగా ఉంటే ప్రజాస్వామ్యం వికసిస్తుందని, ఓటర్ల జాబితా రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ ఎన్నికల కమిషన్ తీసుకోవాలన్నారు. 130వ రాజ్యాంగ సవరణ అమలులోకి రాకుండా ప్రతి ప్రజాస్వామ్యవాది ఉద్యమించాలన్నారు. గత పది సంవత్సరాలుగా 14 మంది ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులను అరెస్టు చేశారని, భాజాపాకు చెందిన ఏ ఒక్క మంత్రిని అరెస్టు చేయలేదన్నారు. వేలాది కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టి నేర చరిత్ర గల దాదాపు 25 మందిని బిజెపి పార్టీలోకి చేర్చుకొని వారిని పునీతులను చేసిన ఘనత భాజాపాకే దక్కుతుందన్నారు. ఆధార్ కార్డును ఓటరు కార్డుకు సంధానం చేస్తే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ ప్రసంగిస్తూ రాజ్యాంగ మౌళిక స్వరూపానికి భంగం కలగకుండా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి ప్రసంగిస్తూ కాగ్, యూపీఎస్–ఎస్సి ,ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగ బద్ద సంస్థలలో అధికార పార్టీల జోక్యం ఉండరాదన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక సంయుక్త కార్యదర్శి డా॥ఎ టి. సేవా కుమార్, ప్రోగ్రెసివ్ ఫోరమ్ అధ్యక్షులు పి. మల్లికార్జునరావు, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సిపిఎం నేత నళినీ కాంత్, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

# పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాకు ప్రసిద్ధ తెలుగు కవి, సామాజిక సంస్కర్త గుర్రం జాషువా పేరు పెట్టాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో పల్నాడు గుర్రం జాషువా జిల్లా సాధన సమితి, పల్నాడు జిల్లా బలహీన వర్గాల ఐక్యవేదిక మరియు బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌లు కూడా ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "గుర్రం జాషువా సాధారణ కవి కాదు, ఒక గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన రచనలు జాతి వివక్ష, అసమానతలు, దలితుల బాధలను శక్తివంతంగా చిత్రీకరించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రేరణనిచ్చాయి. ఉదాహరణకు, 'గబ్బిలం' మహాకావ్యం ఆలయాల్లో జాతి భేదాలని అద్భుతంగా వివరిస్తూ, కాళిదాసు 'మేఘదూతం' స్థాయి దలిత ఉత్తమత్వాన్ని చూపిస్తుంది. 'కృష్ణ చరిత్ర' వంటి రచనలు సాహిత్య అకాడమీ అవార్డు పొంది, బలహీన వర్గాల జీవితాలను కవిత్వంగా మార్చాయి. ప్రతి ఒక్కరూ గుర్రం జాషువా గురించి తెలుసుకోవాలి. అటువంటి మహాకవి పల్నాడు జిల్లాలోని వినుకొండ నియోజకవర్గానికి చెందినవాడు, ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణం. తప్పనిసరిగా పల్నాడు జిల్లాకు 'గుర్రం జాషువా జిల్లా'గా నామకరణం చేయడం చాలా అవసరం" అని అన్నారు. ప్రస్తుత సమాజంలో కులం, మతం, ధనం వెంట పరుగులు పెడుతున్న మనుషుల గురించి కూడా విమర్శించారు. "అభ్యుదయ భావాలు కలిగి, కులం–మతాలకు తీతంగా బడుగు, బలహీన



వర్గాల అందరూ సామాజిక చైతన్యం పొందాలి. సైన్స్ అండ్ టెక్నాలజీ పెరిగిన నేటి కాలంలో కూడా కులం–మతం వెంట పరిగెరటం మంచిది కాదు" అని సూచించారు. సమావేశంలో పాల్గొన్న మాజీ నాయకులు కూడా గుర్రం జాషువా సాహిత్యం సామాజిక సామరస్యానికి, దలిత ఉద్యమానికి చేసిన సేవలను ప్రశంసిస్తూ, జిల్లా పేరు మార్పుకు మద్దతు తెలపారు. ఈ కార్యక్రమం ద్వారా గుర్రం జాషువా ఆదర్శాలను ప్రచారం చేసి, జిల్లా నామకరణానికి ప్రభుత్వాన్ని ఆకర్షించాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు.

# రోటరీ క్లబ్ మరో శాఖ ఏర్పాటు

**– ఆంధ్రాప్యారీస్ తెనాలిగా నామకరణం**

**తెనాలి, మేజర్ న్యూస్ :**

రోటరీ క్లబ్ తెనాలిలో మరో శాఖను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ మేరకు సుల్తానాబాద్ లోని శ్రీనివాసమ్ ఫంక్షన్ హాల్ లో రెండో రోటరీ క్లబ్ ఏర్పాటు చేయటానికి రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ సోమవరపు వెంకట రాంప్రసాద్ పాల్గొని నూతన క్లబ్ లో సభ్యులుగా చేరటానికి ఆసక్తి చూపిన రావి కృష్ణమోహన్, రావి భగత్ దత్తు, కోగంటి రోహిత్, కావూరి చంద్రమోహన్, బిట్రా యుగంధర్, ఆవుల దశరథ రామయ్య, సాగర్, చంద్రశేఖర్, వీరయ్య, ఆరమండ సతీష్ బాబు, విజయ్, పాలడుగు సుధాకర్ తదితరులతో సమావేశమై కొత్త క్లబ్ ఏర్పాటు చేయటానికి సూచనలు చేశారు. కొత్త క్లబ్బుకు ఆంధ్ర ప్యారిస్ తెనాలి అని నామకరణం చేసుకునే చార్టర్ ప్రెసిడెంట్ గా రావి కృష్ణమోహన్, సెక్రటరీగా సాగర్, ట్రెజరర్ గా మధుబాబు, ఫౌండేషన్ చైర్ రావి భగత్ దత్తు, మెంబర్షిప్ చైర్ కావూరి చంద్రమోహన్ ను ఎన్నుకున్నారు. తదుపరి జిల్లా పరిషత్ హై స్కూల్ పెదరావూరు స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులకు, చెంచు రామానాయుడు మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులకు కాలర్ ప్రజెంట్ చేసి వారికి రోటరీ పిన్లు ఇవ్వటం జరిగింది. కార్యక్రమానికి సహకరించిన వెంకట్, వినయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 సహాయ కార్యదర్శి గుత్తా వెంకటరత్నం, యశ్వంత్ కుమార్, కె.వి.కృష్ణ, కొల్లి రాజేంద్రప్రసాద్, కె డి.వి సుబ్బారావు పాల్గొన్నారు



# ఆహారం, ఔషధాలపై నామమాత్రపు జీఎస్‌టి విధించాలి

**– డాక్టర్ టి. సేవకుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
దేశంలోని ప్రజలందరికీ పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు, వ్యాధిగ్రస్తుల చికిత్సకు ఔషధాలు తప్పనిసరి నిత్యవసరాలైనందున ప్రజాప్రయోజ నార్ధం అన్ని రకాల ఆహార పదార్థాలు, ఔషధాలపై జి ఎస్ టి నామమాత్రంగా ఉండాలని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ కేంద్ర ప్రభుత్వానికి, త్వరలో సమావేశం కానున్న జీ ఎస్ టి కౌన్సిల్ కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 12 శాతం జి ఎస్ టి ని 5 శాతంకి తగ్గించినా, ఇంకాపేద, సామాన్య ప్రజలకు ఆర్థిక భారంగానే ఉంటుంద న్నారు. అలానే వైద్య పరికరాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్‌పై అత్యధిక జీ ఎస్ టి వేయ డం వల్ల పేద ప్రజలకు వైద్యం అత్యంత భారం అవుతుందన్నారు. దేశంలో గల అత్యధిక శాతం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆహారం, ఔషధాలు, వైద్య సంబంధ పరికరాలు, కీట్స్ అత్యల్ప జి ఎస్ టి విధించాలని డాక్టర్ టీ . సేవ కుమార్ ఆ ప్రకటనలో కోరారు .

# నేటి నుండి ప్రత్తిపాడు సబ్ స్టేషన్ నిర్వహణ పనులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి డివిజన్ పరిధిలోని ప్రత్తిపాడులో విద్యుత్ సబ్ స్టేషన్ పవర్ ట్రాన్సఫార్మర్ నిర్వహణ పనులు సోమవారం నుండి జరుగుతున్నట్టు ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవి తెలిపారు. 220 కెవి సబ్ స్టేషన్ లో 160 ఏంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ నిర్వహణ పనులు సోమవారం నుండి ఈ నెల 9 వ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అనివార్య పరిస్థితులు ఏర్పడితే తెనాలి డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడవచ్చునని వినియోగదారులు సత్కరించాలని ఆయన కోరారు.

# తెనాలి మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్‌గా శ్రీకాంత్

**తెనాలి, మేజర్ న్యూస్ :**



తెనాలి మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్‌గా మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ నియమితులయ్యారు. గత కొద్దికాలంగా ఇంచార్జ్ కమీషనర్ గా ఎం వి లక్ష్మీపతిరావు పని చేశారు. శనివారం ఆయన పదవీ విరమణ చేశారు. ఈ మేరకు డీఎంఏ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. సోమవారం నుండి మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టనున్నారు.

# తెలుగు భాషా దినోత్సవ సంబరాలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో భాగంగా శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని టౌన్ హాల్‌లో వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని 'తెలుగు తేజం సభ' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, తెలుగు భాషా దినోత్సవ ప్రత్యేకతల గురించి వివరించారు. సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ "తెలుగు భాషా దినోత్సవం మన మాతృభాషకు గొప్ప గౌరవాన్ని చేర్చే పవిత్ర దినం. గిడుగు వ్యవహారిక భాషా ఉద్యమానికి మూలస్తంభం. గ్రాంధిక భాష బదులు సామాన్యులకు అర్థమయ్యే సరళ వాడుక భాషను ప్రోత్సహించి, తెలుగు సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఈ ఉద్యమం వల్ల మన భాష పాఠశాలలు, ఇళ్లు, పని స్థలాలకు చేరి, ప్రజల భాషగా మారింది" అని వివరించారు. తెలుగు భాషా దినోత్సవ ప్రత్యేకతల గురించి మాట్లాడుతూ "ఈ దినోత్సవం మన తెలుగు భాష గొప్పతనాన్ని, వైవిధ్యాన్ని చాటి చెప్పే అవకాశం. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవరాయలు కీర్తించిన మన భాష, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా ప్రపంచవ్యాప్తంగా పేరుపొందింది. ఇది భారతదేశంలో 22 అధికారిక భాషల్లో ఒకటిగా, హిందీ, బెంగాలీ తర్వాత మూడవ అత్యధిక మాట్లాడే భాష. 2008లో ప్రాచీన భాషగా గుర్తింపు పొందింది. ఈ రోజు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కార్యక్రమాలు నిర్వహించి, తెలుగు పరిరక్షణకు చైతన్యం పెంచుకుంటారు. ప్రభుత్వం నిధులు, అవార్డులు అందించి, భాష అభివృద్ధికి కృషి చేస్తుంది. యూనెస్కో ప్రకారం 2025 నాటికి భారతదేశంలో కేవలం 5 భాషలు మాత్రమే మిగిలే అవకాశం ఉంది. కాబట్టి, తెలుగు మనుగడ కోసం ప్రతి తెలుగువాడూ బాధ్యత తీసుకోవాలి" అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సభలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు శాంతి భాయ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి పాల్గొన్నారు.

# ఉత్సవాలు సామరస్యానికి ప్రతీక

**– వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే నసీర్**
**– పండుగ ఆనందంగా జరుపుకోవాలని పిలుపు**



**గుంటూరు నగర ప్రతినిధి :**
ఉత్సవాలను సామరస్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాలను ఆదివారం ఎమ్మెల్యే నసీర్ దర్శించుకున్నారు. ఆయా మండపాల వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు ద్వారా ఐకమత్యం పెరుగుతుందని తెలిపారు. ఒక వీధిలో వారు తామంతా ఒకటేననే భావన కలుగుతుందని చెప్పారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నారని అన్నారు. వినాయక నిమర్జన సమయంలో ఎంతో సమన్వయంతో వ్యవహరించాలని, యువత క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అప్పుడే సంబరాలను ఆనందంగా నిర్వహించుకోగలుగుతారని చెప్పారు.

# వరద నష్ట నివారణ చర్యలు ఏవి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెదకాకాని మండలంలో జరిగిన వరద నష్టనివారణ చర్యలు ఇప్పటివరకు అధికార యంత్రాంగం చేపట్టకపోవడం శోచనీయమని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు గుంటూరు ఛానల్ కాల్వ కట్నం అనేక చోట్ల కోతకి గురయ్యాయని పెదకాకాని 20వేల మందికి మంచినీరు అందించే చెరువులోకి మురుగు చెరువు కట్ట తెగి మురుగునీరు అంతా చెరువులోకి చేరిందని తక్షణమే చెరువు కట్ట కాలువ కట్టలు మరమ్మతులు చేయాలని త్రాగునీరు వల్ల ఇతర వ్యాధులు ప్రబలించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు నంబూరు గ్రామంలో చిన్న వర్షానికి రాకపోకలు నిలిచిపోతున్నాయని గ్రామంలో సపట్టాలు ఉన్నచోట హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని ఇప్పటికే కాలవకట్లు చెరువు కట్టలు పరమతులు చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులకు సీమ కుట్టినట్టు కూడా లేదని తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని అన్నారు రైతులకు యూరియా బలము మందులు అందుబాటులో ఉండేలాగా మందులు కొరత లేకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ కె ఆదం ఎస్ నిలాంబరం బి సాంబయ్య కే రాఘవయ్య పాల్గొన్నారు.




# ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలం వంగిపురం గ్రామం నందు గల పలు ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు స్థానిక వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం వంగిపురం గ్రామం లో జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులైన ఇన్స్పెక్టర్ కే. చంద్రశేఖర్మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా షాపుల లైసెన్సులను, రికార్డులను, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశామని, ఈ పాస్ మిషన్లో నిల్వలతో భౌతిక నిల్వలను చెక్ చేశామని, కొన్ని షాపులలో ఈ క్రింది వ్యత్యాసాలను గుర్తించి స్టాక్ ని స్టాప్ సేల్ చేయుటకు స్థానిక మండల వ్యవసాయ అధికారి



గారికి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. సుబ్బలక్ష్మి పెస్టిసైడ్స్ షాపు నందు డి ఏ పి 200 బస్తాలు మరియు 20:20 – 180బస్తాలు విలువ: 4,80,000 రూపాయలు, శ్రీనివాస ఏజెన్సీస్ షాపు నందు డిఏపి 700 బస్తాలు విలువ: 9,24,000 రూపాయలు, తేడాలు ఉన్నట్లు గుర్తించి స్టాప్ సేల్ చేసి వ్యవసాయ అధికారికి అప్పగించినట్లు అయన తెలియజేసారు. ఈ తనిఖీలలో వ్యవసాయ అధికారి సి. హెచ్. ఆదినారాయణ మండల వ్యవసాయ అధికారిని షేక్ సుగుణ బేగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి భరత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**గుంటూరు కల్చరల్ మేజర్ న్యూస్ :**



ప్రముఖ విద్యావేత్త, సిమ్స్ విద్యా సంస్థల అధినేత భీమనాథం భరత్ రెడ్డి వినాయకుని చవితి సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన అనేక వినాయక విగ్రహాలను దర్శించుకున్నారు. యువ పారిశ్రామిక వ్యక్త ఈమని బాలు ఆహ్వానం మేరకు ఆహ్వానం సంగడిగుంట ఆనంద నిలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వినాయక చవితి ప్రజలలో విజ్ఞతలను పోగొట్టి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు తోలుతూగేవిధంగా ఆయన ఆశీర్వచనాలు అందించాలని కోరారు. తరువాత అన్న ప్రసాద కార్యక్రమాలను ప్రారంభించి భక్తులతో కలిసి ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమానికి విచ్చేసినందుకు కమిటీ సభ్యులు ఆనందం ఆనందం వ్యక్తపరచగా కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :**
బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో నిర్వహించిన గణపతి నిమర్జనం అంగరంగ వైభవంగా జరిగింది తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నిమర్జనం కార్యక్రమానికి అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు ఊరేగింపులతో బాణాసంచాత మంగళ వాయిద్యాలతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఈ కార్యక్రమంలో గణపతి యొక్క విశిష్టతను తెలియజేస్తూ హారతులతో ఊరేగింపుతో నిమజ్జనం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో లడ్డు వేలం పాట వేయడం జరిగింది ఈ వేలం పాటలో తిరువీధి బ్రదర్స్ 180000 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వెల్లటూరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పేద ఆర్యవైశ్య మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పెనుగొండ వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, వాసవి మిత్ర మండలి, మహిళా మిత్ర మండలి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం వద్ద శ్రీనివాస కళ్యాణ మండపంలో పేద ఆర్యవైశ్య మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క విద్యార్థికి రూ. 3,000 చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కపిలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్త, ఉరా భాస్కరరావులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ఈ సేవా సంస్థలు గత 15 సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు కొనియాడారు. ఈ సేవలు ఆర్యవైశ్య సమాజంలో విద్యా స్థాయిలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా ఇలాంటి సంస్థలకు మద్దతు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులు ప్రోత్సహించబడ్డారని, సేవా సంస్థల ప్రయత్నాలు స్వాగతార్హమైనవని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ఆర్యవైశ్య నాయకులు, స్కాలర్‌షిప్స్ పొందిన మెరిట్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

– పలు గ్రామాల్లో స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరిగిన వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని, స్వామివారి దర్శనం చేసుకున్నారు. రొంపిచర్ల మండలంలోని వీరవట్నం గ్రామం, నరసరావుపేట మండలంలోని కాకాని, జొన్నలగడ్డ గ్రామాలు, నరసరావుపేట పట్టణంలోని క్లాత్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వినాయక పందిళ్లను ఆయన సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి హిందూ సంప్రదాయంలో ప్రముఖమైన పండుగ, ఇది విఘ్నేశ్వరుడైన గణపతి ఆరాధనకు అంకితమైనది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పందిళ్లలో గణేశ విగ్రహాలను అలంకరించి, భక్తులు ఉత్సాహంగా పూజలు, హోమాలు నిర్వహించారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వీరవట్నం, కాకాని, జొన్నలగడ్డ గ్రామాలు మరియు క్లాత్ మార్కెట్‌లోని పందిళ్ల వద్ద ఆయన భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గణపతి దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని, విజయాన్ని ప్రసాదిస్తుంది. నరసరావుపేట నియోజకవర్గ ప్రజలందరూ స్వామివారి కృపాకటాక్షాలతో సమృద్ధిగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక భక్తులు, సంఘ సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పందిళ్ల వద్ద భక్తి గీతాల ఆలాపన, ప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకలు నియోజకవర్గంలో భక్తి భావాన్ని, సామాజిక సామరస్యాన్ని మరింత పెంపొందించాయి.

# లాలుపురంలో కోలాహలంగా నిమజ్జనోత్సవాలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు పలు గ్రామాల్లో ఆదివారం గణపతి నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. లాలుపురంలో పాటి మీద, ఆంజనేయ కాలనీ, వెల్లి వెల్లి వారిపాలెం, తూర్పు బజారు తదితర ప్రాంతాలకు చెందిన ఏడు విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్లాయి. శ్రీ సాయిబాబా గుడి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. పోటాపోటీగా లడ్డు వేలం పాట కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనంలో మహిళల కోలాట ప్రదర్శన భక్తులను అలరించింది.

# ఘనంగా 16వ గణపతి ఉత్సవాలు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**



శ్రీనివాసరావు పేట 12 లైన్ నందు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 16వ వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు సర్వజనావళిపై ఉండాలని, ఉత్సవాలను సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. సెప్టెంబర్ 6వ తేదీ లడ్డు వేలం పాట అనంతరం నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ ఒంగోలు శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ నల్లబోయిన అభియాదవ్, సెక్రెటరీ తిరుమల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కర్ణ శ్రీనివాసరావు శివారెడ్డి మరియు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు

# సెప్టెంబరు 2వ తేదీన స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం (స్త్రీ శక్తి పథకం) విజయవంతమైన సందర్భంగా, సెప్టెంబర్ 2 సాయంత్రం 3 గంటలకు నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్‌లో ఘన సభ నిర్వహించనున్నారు. ఈ మేరకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సభకు ఉమ్మడి కూటమి (తెలుగుదేశం, బిజెపీ, జనసేన పార్టీలు) కార్యకర్తలు, నాయకులు అశేషంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా, జనసేన మహా శక్తి మహిళలు, వీర మహిళలు మరియు నియోజకవర్గంలోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. "ఈ సభ స్త్రీ శక్తి పథకం విజయాన్ని జరుపుకునే అవకాశం. మా ప్రభుత్వం హామీలను త్వరగా అమలు చేస్తున్నట్లు మహిళలకు తెలియజేయడానికి ఇది మంచి అవకాశం" అని ఎమ్మెల్యే అరవింద్ బాబు తెలిపారు.

# చల్లవారిపాలెంలో మట్టి గణనాథునికి పూజలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

గుంటూరు రూరల్ మండలం చల్లవారిపాలెంలో శ్రీశ్రీశ్రీ పుట్టలమ్మ తల్లి సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అవతార్ గణపతి పేరుతో భారీ సెట్టింగ్‌లను ఏర్పాటు చేసినారు. ప్రతిరోజు హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మారీసుపేటకు చెందిన అన్నపురెడ్డి పవన్ (21) మృతి చెందాడు. కాల్వకట్ట రోడ్డులో నివాసం ఉంటున్న పవన్ స్కూటీపై వెళుతుండగా కొత్త వంతెన వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. డివైడర్ కు తల తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్న వినాయకుడు చిట్టి లడ్డు

**గుంటూరు కల్చరల్ మేజర్ న్యూస్:** భగవంతుడు ఇందు గలడు అందు లేడని సందేహము వలదు అన్నట్లు ఉంది నల్లపాడు సీతారామ టౌన్షిప్‌లో చిన్నపిల్లల చేత తయారు చేయబడిన చిన్న మట్టి వినాయకుడు. మూడు రోజుల పిల్లలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు పూజలందుకున్న వినాయకుని లడ్డు వేలంపాటలో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మొదటి సంవత్సరం లడ్డును సాత్విక్ అనే భక్తుడు లడ్డును 20,350 /రూపాయలకి దక్కించుకాగా, అతనిని ఘనంగా సత్కరించారు. ఈ విగ్రహ కమిటీ సభ్యులైన చిన్నారులు సీతారామ టౌన్షిప్ భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు



